# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 02-07-2016**

బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో ఈ నెల 5, 6వ తేదీన జరిగే ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవానికి హాజరు కావాల్సిందిగా ఆలయ నిర్వాహకులు ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావును కోరారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆలయ ఇవొ ఎం. శర్మ, ప్రధాన అర్చకుడు బాలక్రిష్ణ శర్మ, వేద పండితులు వెంకటేశ్వర శర్మ, సీతారామ శర్మ తదితరులు శనివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఆశీర్వచనం పలికారు. కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు. 5వ తేదీన ఉదయం 11 గంటలకు కల్యాణోత్సవం, 6వ తేది ఉదయం 9 గంటలకు మహాశాంతి చండీయాగం, సాయంత్రం 6 గంటల నుంచి రథోత్సవం జరుగుతాయి.

**సిపిఆర్ఓ టు సిఎం**